ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.7 / కనిష్ఠం 19.4
కామారెడ్డి జిల్లా వార్తలు
5
మంగళవారం 29 జూలై 2025



నేడు ఇస్రోజివాడిలో రైతు నేస్తం

కామారెడ్డి రూరల్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మండలం ఇస్రోజివాడి గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం రైతులకు రైతు నేస్తం కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలతో కార్యక్రమం ఉంటుందని సోమవారం ఏఈవో దేవేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వర్షాకాలంలో సాగు చేసే పంటల్లో యాజమాన్య పద్ధతులు, ప్రస్తుత వాతావరణ ఆధారిత సూచనలతో పంటల్లో ఎరువుల యాజమాన్యం, పంటల్లో పురుగులు మరియు తెగుళ్ల నివారణకు యాజమాన్య పద్ధతులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు పద్ధతలపై అవగాహన కల్పిస్తారని ఆమె తెలిపారు.



తాడ్వాయిలో రోడ్డుపై బైఠాయించిన రజక రైతులు

ఈనాం భూములకు పట్టాలు ఇవ్వాలి

- రెవెన్యూ అధికారుల తీరుపై రజక రైతుల అసంతృప్తి

తాడ్వాయి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రజక రైతులకు సంబంధించిన ఈనాం భూములను పట్టాలుగా మార్చి ఇవ్వాలని తాడ్వాయి రజక రైతులు సోమవారం ఎల్లారెడ్డి తాడ్వాయి ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. తాడ్వాయికి చెందిన రజకులకు సంబంధించిన 40 ఎకరాల ఈనాం భూమి గత 50 సంవత్సరాల నుంచి కబ్జాలోని ఉందన్నారు. రికార్డుల ప్రకారం 2019 వరకు కబ్జాలోనే ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు సర్వే నెంబర్ 372, 373, 374, 33లలో 20 ఎకరాలకు పట్టాలు ఇప్పించారన్నారు. సుమారు 17 మంది రైతులకు సంబంధించిన భూమి ఉంది అని అన్నారు. అంతా చిన్న సన్నకారు రైతులేనని తెలిపారు. 372 374 సర్వే నెంబర్లలో గత ఆర్ఐ లక్ష్మీనారాయణ మోఖ పంచనామ చేసి ఒక సంవత్సరం అయినా అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వారం రోజుల క్రితం 20 మంది రజక రైతులు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ శ్వేతకు వినతిపత్రం ఇచ్చారు. రైతులతో దురుసుగా మాట్లాడిన రెవెన్యూ అధికారులు. 372, 373 గత 30 సంవత్సరాలు నుంచి ఉన్న భూమిని రికార్డుకు మేము ఎలా చేయాలని తహసీల్దార్ అన్నారు. పంచనామా చేసిన భూమిని కూడా రిజెక్ట్ చేస్తానని రైతులను బెదిరించారు. తాడ్వాయి తహసీల్దార్ తీరుపై ప్రధాన రహదారిపై ఈ తహసీల్దార్ మాకు వద్దు వెంటనే బదిలీ చేయాలని రాస్తారోకో చేశారు. మండలంలో తహసీల్దార్ తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. రైతులను పట్టించుకోని అధికారులు ఎందుకు ఉన్నట్లు అని రైతులు అంటున్నారు. అనంతరం తాడ్వాయి పోలీసులు కలుగజేసుకొని రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. కానీ రైతులు తహసీల్దార్ వస్తేనే రోడ్డుపై నుంచి లేస్తామని అనడంతో పోలీసులు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. అనంతరం తహసీల్దార్ శ్వేత వచ్చి రైతులను సముదాయించారు. మీకు సంబంధించిన భూమిని రూల్స్ ప్రకారం పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో రైతులు ధర్నాను విరమించారు.

నేడు జిల్లాకు ఇన్‌చార్జి మంత్రి సీతక్క రాక

కామారెడ్డి టౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లాలోని దోమకొండ, బీబీపేట మండలాల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క మంగళవారం పర్యటించనున్నారు. రేషన్‌కార్డుల పంపిణీతో పాటు ఇందిరా మహిళ శక్తి సెలబ్రేషన్స్‌లో ఆమె పాల్గొననున్నారు. అనంతరం అక్కడి నుంచి నిజామాబాద్‌కు వెళ్లనున్నారు.

జయహో రైతన్న



జోరందుకున్న.. వరి నాట్లు

- ఇప్పటికే 70 శాతం మేర పంటలు
- లక్ష్యానికి చేరువలో పంటల సాగు
- వరి, మొక్కజొన్న, పత్తి, సోయాల వైపే రైతుల మొగ్గు
- జిల్లా వ్యాప్తంగా 3.54 లక్షల ఎకరాల్లో పంటల సాగు
- ఇందులో అత్యధికంగా వరి 1.63 లక్షల ఎకరాల్లో పడిన నాట్లు
- ఈనెల చివరికల్లా మరింత వరి సాగయ్యే అవకాశం
- జిల్లాలో కురుస్తున్న వర్షాలు.. చెరువులు, ప్రాజెక్ట్‌లోకి చేరుతున్న వరద
- వానాకాలం సాగుపై ఆశలు సజీవం

కామారెడ్డి, జూలై 28(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండడంతో వరినాట్లు జోరందుకున్నాయి. ఇప్పటికే పంటల సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతోంది. గత 20 రోజుల కిందట వరి సాగు చేయాలా వద్ద అనే దానిపై సందిగ్ధంలో ఉన్న రైతన్నలు కురుస్తున్న ముసురు మోస్తరు వర్షాలతో ఆశలు రేకెత్తిస్తున్నాయి. రైతులు పంటలను పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారు. రైతులు సాధారణ విస్తీర్ణంలో 70 శాతం మేర పంటలు వేశారు. ఈనెల చివరికల్లా మిగతా 30 శాతం వరకు పంటలు సాగయ్యే అవకాశం ఉన్నాయని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. జిల్లా లో కురుస్తున్న వర్షాలకు ప్రధాన ప్రాజెక్ట్‌లతో పాటు చెరువుల్లోకి స్వల్పంగా వరద వచ్చి చేరుతున్నాయి. పలు ప్రాంతాల్లోని వాగులు జలకళను సంతరించుకుంటున్నాయి. వర్షపాతం సైతం సాధారణం కంటే ఎక్కువే నమోదైంది. దీంతో వానాకాలం సాగుపై ఆశలు సజీవంగా మారాయి.

వలసకూలీలతో నాట్లు

గత మూడు సంవత్సరాలుగా వానాకాలం సీజన్‌లో జిల్లాకు ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి వెతుక్కుంటూ వరి నాట్లకు కూలీలు వలస వస్తున్నారు. జిల్లాలోని బాన్సువాడ, నస్రుల్లాబాద్, బీర్కూర్, బిచ్కుంద, ఎల్లారెడ్డి, లింగంపేట, నిజాంసాగర్, పిట్లం, కామారెడ్డి, మాచారెడ్డి, భిక్కనూర్ ప్రాంతాల్లో వలసకూలీలు వరి నాట్లు వేస్తున్నారు. ఇక్కడి మధ్యవర్తులు కొందరు బీహార్, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకువస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలకు ఎకరాన రూ.5500ల నుంచి రూ.6500ల వరకు వలసకూలీలకు చెల్లిస్తున్నారు. స్థానికంగా ఉండే కూలీలకు కూడా డిమాండ్ పెరిగింది. గతంలో రూ.300ల నుంచి రూ.400ల వరకు ఉండే కూలీ ప్రస్తుతం రూ.500ల నుంచి రూ.600ల వరకు చెల్లిస్తున్నారు. మగ కూలీలకు రూ.700ల నుంచి రూ.800ల వరకు ఇస్తున్నారు. దీంతో పాటు జిల్లాకు సరిహద్దులో ఉన్న సిద్దిపేట, సిరిసిల్ల, మెదక్, నిజామాబాద్ జిల్లాల నుంచి పొరుగు గ్రామాలకు వరినాట్లు వచ్చి కూలీలకు రవాణా చార్జీలు అదనంగా చెల్లిస్తున్నారు. రైతులు మాత్రం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కూలీలతో నాట్లలో వేగం పెరిగిందని చెబుతున్నారు.

జిల్లాలో పంటల సాగు ఇలా..

పంట	లక్ష్యం(ఎకరాలు)	సాగు(ఎకరాలు)
వరి	3,18,342	1,63,364
సోయాబీన్	84,220	78,124
మొక్కజొన్న	52,016	47,826
పత్తి	34,459	30,958
కందులు	21,300	23,214
పెసర్లు	4,347	2,723
మినుములు	2,933	1,967
చెరుకు	4100	879
ఇతరపంటలు	1200	27
మొత్తం	5,36,140	3,54,971

ఎరువులకు డిమాండ్

జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది వానాకాలం సీజన్‌లో రైతులు వరి పంట సాగుకు మొగ్గు చూపుతుండడంతో యూరియాతో పాటు ఇతర ఎరువులకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. దీంతో రైతులు యూరియాను తీసుకెళ్లడానికి ఆయా ప్రాంతాల్లో ప్రాథమిక సహకార కేంద్రాలు, డీసీఎంఎస్‌లు, ప్రైవేట్ డీలర్ల వద్దకు క్యూ కడుతున్నారు. డిమాండ్‌కు తగ్గట్టుగానే అధికారులు యూరియాను అందుబాటులో ఉంచి రైతులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడ డిమాండ్ ఉందో గమనిస్తు యూరియాను సరఫరా చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అదనంగా యూరియాను అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయాధికారులు చర్యలు చేపడుతున్నారు.

సాధారణ వర్షపాతం నమోదు

పక్షం రోజుల కిందట జిల్లాలో లోటు వర్షపాతం ఉంటూ వచ్చింది. అయితే గత వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో వర్షపాతం లోటు నుంచి సాధారణ వర్షపాతానికి చేరింది. మద్నూర్, బిచ్కుంద, నస్రుల్లాబాద్, బాన్సువాడ, సదాశివనగర్, తాడ్వాయి, డోంగ్లి మండలాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. జిల్లా వ్యాప్తం గా గత జూన్ నుంచి ఇప్పటి వరకు 434.2 మి.మీ.ల వర్షం కురిసింది. గత ఏడాది ఇదే సమయానికి 608.7 మి.మీల వర్షపాతం నమోదైంది.

ప్రాజెక్టులు, చెరువుల్లోకి వరద

జిల్లాలో రైతులు ఎక్కువగా వర్షాలు, చెరువులు, ప్రాజెక్టలపైనే ఆధారపడి పంటలను సాగు చేస్తుంటారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు జిల్లాలోని ప్రధాన ప్రాజెక్టులు, చెరువుల్లోకి స్వల్పంగా వరద వచ్చి చేరుతోంది. నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 1,617 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోం ది. ఈ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 17.802 టీఎంసీలు కాగా ప్రస్తుతం 4.531 టీఎంసీలో నీరు నిల్వ ఉంది. పోచారం ప్రాజెక్ట్‌లోకి సైతం వరద వస్తోంది. ఈ ప్రాజెక్టులోకి 1535 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి మట్టం 1.820 టీఎంసీలు కాగా ప్రస్తు తం 1.176 టీఎంసీలలో నీరు నిల్వ ఉంది.



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న మత్స్యకారుల సంఘం సభ్యులు

మత్స్య సొసైటీకి నగదు జమ చేయాలి

కామారెడ్డి టౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): ప్రతీ మత్స్య సొసైటీకి చేప, రొయ్య పిల్లల కొనుగోలు కోసం సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని మత్స్యకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి కలెక్టర్‌కు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమై రెండు నెలల కావస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నేటికి ఉచిత చేప, రొయ్య పిల్లల విషయంలో నిర్దిష్టమైన ప్రకటన చేయకపోవడంతో మత్స్యకారుల్లో ఆందోళన నెలకొందని తెలిపారు. అర్హులైన అనేక మంది మత్స్యకారులకు సొసైటీలో కొత్తగా సభ్యత్వం తీసుకుని ప్రభుత్వ సంక్షేమాలు పొందేవిధంగా ముఖ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెరువులు, కుంటలు కబ్జాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుని ఫెన్సింగ్ వేయించాలని అన్నారు. ప్రతీ నియోజకవర్గంలో చేపల మార్కెట్ నిర్మించి వేలాది మంది మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ వెంకట్‌గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు గంగారాం తదితరులు పాల్గొన్నారు.

1న యోగాసన ఎంపికలు

కామారెడ్డి టౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని యోగ భవన్‌లో వచ్చేనెల 1న యోగాసన ఎంపికలు నిర్వహిస్తున్నట్లు యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంరెడ్డి తెలిపారు. సీనియర్ ఏ, బీ, సీ కేటగిరీల్లో నిర్వహించబడుతాయని తెలిపారు. ఉదయం 9 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆసక్తి గల క్రీడాకారులు వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకుని పాల్గొనాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారు ఆదిలాబాద్ ఆగస్టు 7, 8 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. మిగిలిన వివరాలకు 94400 37948 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల వేగం పెంచాలి

కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



ఇందిరమ్మ ఇల్లును పరిశీలిస్తున్న కలెక్టర్

మాచారెడ్డి, జూలై 28(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం పాల్వంచ మండల కేంద్రంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని పరిశీలించారు. బేస్మెంట్ వరకు నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక, మొరం, పేమెంట్‌లో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాల్వంచలో 34 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 23 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కాగా నిర్మాణాల్లో వేగం పెంచడంతో పాటుగా మిగితా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం పాల్వంచ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఆసుపత్రిలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యులు, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని, విధుల పట్ల అలసత్వం, అశ్రద్ధ వహించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి చంద్రశేఖర్, ఉప వైద్య అధికారి ప్రభుకిరణ్, మండల ప్రత్యే అధికారి శ్రీపతి, తహసీల్దార్ హిమబిందు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

కామారెడ్డి టౌన్: కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో సోమవారం 124 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ప్రతీ దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు న్యాయం కలిగించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, కలెక్టరేట్‌లో ఏవో అహ్మద్, ఆర్డీవో వీణ తదితరులు పాల్గొన్నారు. కాగా రామారెడ్డి మండలం రెడ్డిపేట గ్రామానికి చెందిన వీవోఏ లక్ష్మీనర్సవ్వ, ఏపీఎం ప్రసన్నకుమార్, సీసీ దుర్గాదాస్, ఐకేపీ సిబ్బందిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. సంఘంలోని ఐదుగురి సభ్యుల డబ్బులు రూ.80వేలు వాడుకున్నానని తప్పుడు ఆరోపణలు చేసి తనను విధుల్లోంచి పక్కన పెట్టడంతో పాటు రూ.80వేలను కట్టించారని తెలిపారు. 9 నెలలు గడిచినా తనపై ఉన్న ఆరోపణలను నిరూపించలేదని తనను ఉద్యోగం నుంచి దూరం చేసిన వారిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన విద్యార్థి సంఘ నాయకులు వినోద్‌నాయక్ విద్యార్థులకు అందించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు అందేలా చూడాలని కోరారు.

వణికిస్తున్న డయేరియా

- ఇటీవల దేమికలాన్‌లో 14 మందికి డయేరియా
- పలు గ్రామాల్లో నీటి, ఆహార కలుషితంతో వాంతులు, విరోచనాలు
- ప్రజలు పరిశుభ్రతపై దృష్టి సారించాలంటున్న వైద్యులు

7

వంతెనల నిర్మాణంలో ప్రయాణికులకు తప్పని తిప్పలు

- అసంపూర్తిగా వెల్మల్ - ఆలూర్,
- నందిపేట - జోర్‌పూర్ బ్రిడ్జి పనులు
- 8 గత ఇబ్బందులే తలెత్తుతాయంటున్న ప్రయాణికులు

7



సిద్ధరామేశ్వర ఆలయంలో అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

సిద్ధరామేశ్వర ఆలయంలో శ్రావణ మాస పూజలు

భిక్కనూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా బాసిల్లుతున్న సిద్ధరామేశ్వర ఆలయానికి శ్రావణ మొదటి సోమవారం సందర్భంగా భక్తుల తాకిడి నెలకొంది. ఉదయం నుంచే ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచే కాకుండా మెదక్, సిద్దిపేట, కరీంనగర్, మహారాష్ట్రలోని తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున చేరుకుని మూల బావి వద్ద స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ మేరకు స్వామి వారిని ఆలయ అర్చకులు తీరొక్క పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు, మహాన్యాస మహా రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన నిర్వహించారు. మాతా భువనేశ్వరీ మాతా అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. మధ్యాహ్నం నుంచి ఆలయ ప్రాంగణంలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పెయింట్స్ కంపెనీ యజమాని మంజుల-రవీందర్ దంపతులు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

బస్వాపూర్ ఉమా మహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గల ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మొదటి సోమవారం స్వామి వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన బోడపుంటి స్వామి దంపతులు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రేపు కేజీబీవీ ఇంటర్‌లో స్పాట్ అడ్మిషన్‌లు

కామారెడ్డి టౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కేజీబీవీలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో బుధవారం స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి రాజు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీసీ విభాగంలో బాన్సువాడ-29, భిక్కనూరు-22, దోమకొండ-13, జుక్కల్-30, సీఈసీ విభాగంలో బిచ్కుందలో-19, పిట్లం-9 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. పదో తరగతి పూర్తి అయిన విద్యార్థినులు ఆయా కళాశాలలకు వెళ్లి స్పాట్ అడ్మిషన్‌లు పొందవచ్చని తెలిపారు.

.. కామారెడ్డిలో జాబ్‌మేళా

కామారెడ్డి టౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి కలెక్టరేట్‌లోని ఉపాధి కల్పన కార్యాలయంలో బుధవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి మల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఏజెన్సీ మేనేజర్ పోస్టులు ఉన్నాయని తెలిపారు. ఏదైన డిగ్రీ ఉన్న పురుష, మహిళ అభ్యర్థులు అర్హులని తెలిపారు. నిజామాబాద్‌లో పని చేయాల్సి ఉంటుందని జీతం రూ.25 వేలు, ఇన్సెంటివ్ ఇవ్వబడుతుందని తెలిపారు. 21 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు బయోడెటాతో పాటు విద్యార్హత సర్టిఫికేట్లు,ఆధార్‌కార్డు, ఫొటోలతో హాజరు కావాలని తెలిపారు. మిగిలిన వివరాలకు 95057 82222, 76719 74009 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

వికలాంగుల విద్యార్థులకు ఫిజియోథెరపీ

గాంధారి, జూలై 28(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో సోమవారం వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ నిర్వహించినట్లు ఉపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. ఇంటి వద్ద కూడా విద్యార్థుల తల్లిదండ్రులు ఫిజియోథెరపి నిర్వహించాలని సూచించారు.



ధనసరిచేసేనా?

నిజామాబాద్, జూలై 28 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో హోరాహోరీ పోటీ ఉండనున్న నేపథ్యంలో ఇదివరకు ఇన్‌చార్జ్ మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు స్థానంలో మంత్రి సీతక్కను జిల్లా మంత్రిగా నియమించారు.

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా నియామకం అయిన తర్వాత మొట్టమొదటి సారిగా రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ శిశుసంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ మంగళవారం జిల్లాకు రానున్నారు. ఈ క్రమంలో ఆమె మొట్టమొదటిసారిగా జిల్లా అధికారులతో సమీక్షించనున్నారు. రాజకీయంగా చైతన్యం కలిగిన జిల్లా కావడంతో ఆమెకు జిల్లాలో ప్రజాప్రతినిధులతో పాటు అధికారులను సమన్వయం చేయడం సవాళ్లతో కూడుకుంది. జిల్లాలో ఐదు నియోజకవర్గాలు ఉండగా రెండు స్థానాలు అధికార కాంగ్రెస్ పార్టీ, రెండు స్థానాలు బీజేపీ, ఒక స్థానం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నారు. పార్లమెంట్ సభ్యుడు సైతం బీజేపీ పార్టీకి చెందిన వారు ఉన్నారు.

జూపల్లి కృష్ణారావు జిల్లాకు అడపా దడపా వచ్చిన దాఖలాలే ఉన్నాయి తప్ప పూర్తిస్థాయిలో జిల్లాను పట్టించుకున్న ఘటనలు ఏమీ లేవు. ప్రతిపక్ష పార్టీలు సైతం గతంలో ఇన్‌చార్జ్ మంత్రి తీరుపై విమర్శలు చేసిన ఘటనలు ఉన్నాయి. జిల్లాకు మంత్రి పదవి లేకపోవడంతో అధికారం సైతం ప్రజాప్రతినిధుల సిఫారసులను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న జిల్లాలో మాత్రం కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు సంబంధించిన పనులు అధికారులు చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇటీవల నూతన మంత్రివర్గ విస్తరణ సందర్భంగా ఉమ్మడి జిల్లాలకు ఇన్‌చార్జ్ మంత్రులను మార్పు చేశారు. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు ఇన్‌చార్జ్ మంత్రిగా సీతక్కను నియమించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటన, జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం సందర్భంగా జిల్లాకు వచ్చిన సీతక్క అధికారికంగా మాత్రం మొదటి సారిగా జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించేందుకు మంగళవారం జిల్లాకు రానున్నారు. మొదటి సారిగా జిల్లాకు వస్తున్న ఆమెకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు సొంత ఇంటి నిర్మాణ కలను నిజం చేసేందుకు అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం జిల్లాలో నత్తనడకన సాగుతోంది.

- ఇన్‌చార్జ్ మంత్రి ముందు సవాళ్లు ఎన్నో..
- నేడు జిల్లాకు రానున్న మంత్రి సీతక్క
- స్వాగతం పలుకుతున్న సమస్యలెన్నో..
- కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమీక్షించనున్న మినిస్టర్

ఆటోనగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలి



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

బోధన్,జూలై28(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణ శివారులోని ఆచన్‌పల్లిలో గల ఆటోనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆటోనగర్ కాలనీవాసులు సోమవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత 25సంవత్సరాల నుంచి జీవిస్తున్నామని, కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు సరిగా లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో 500కుటుంబాలు ఉన్న సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. సమస్యలతో తాము అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఆటోనగర్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సంతోష్, అశ్విని, సాయికుమార్, మహబూబ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

● హాస్టల్ వార్డెన్లు ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించాలి

ప్రభుత్వ హాస్టల్ వార్డెన్లు తప్పకుండా ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించాలని, హాస్టల్‌లో చదివే విద్యార్థుల అభ్యున్నతికోసం ప్రతీఒక్కరు కృషి చేయాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. సోమవారం బోధన్‌లోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో హాస్టల్‌వార్డెన్లు, ఏఎస్‌డబ్ల్యూఓ, ఎంపీడీఓ, ఎంపీఓ, ఎంఈవో, హాస్టల్ వార్డెలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్‌లో విద్యార్థుల రికార్డులను తప్పకుండా నిర్వహించాలన్నారు. సంబంధిత అధికారులు హాస్టల్‌ను సందర్శించి నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. హాస్టల్‌లో చదువులో వెనుకబడ్డ విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించి, ప్రతీ ఒక్కరు పరీక్షల్లో పాస్ అయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రతీ ఒక్కరు పాటించాలన్నరు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాల గంగాధర్, ఎంపీవో మధుకర్, బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ల వార్డెన్లు తదితరులున్నారు.

కొడిచర్ల, పొతంగల్ గ్రామాల మధ్య ఇసుక పంచాయితీ

● తమ ఇసుకను పొతంగల్ ట్రాక్టర్లకు ఇవ్వవద్దని కొడిచర్ల గ్రామస్థులు డిమాండ్



పొతంగల్ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం



ఇసుక ట్రాక్టర్లు

కోటగిరి,జూలై28(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలోని పొతంగల్, కొడిచర్ల గ్రామాల మధ్య ఇసుక పంచాయతీ తారాస్థాయికి చేరుతోంది. తమ ఇసుకను పొతంగల్ గ్రామస్థులు అక్రమంగా తరలించుకుపోతుండడంపై గ్రామస్థులు తీవ్రంగా మండిపడుతున్నారు. తమ శివారులో ఉన్న ఇసుకను పొతంగల్ ట్రాక్టర్‌లలో నింపుతూ తమను అక్కడికి రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడంపై కొడిచర్ల గ్రామస్థులు మండిపడుతున్నారు. పొతంగల్ తహసీల్దార్ కార్యాలయానికి సోమవారం కొడిచర్ల గ్రామస్థులు ట్రాక్టర్లతో తరలివచ్చి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు పొతంగల్ ట్రాక్టర్లకు వే బిల్లులు ఇచ్చేందుకు తహసీల్దార్ గంగాధర్ అనుమతులు సిద్ధం చేశారు. విషయం తెలుసుకున్న కొడిచర్ల గ్రామస్థులు ట్రాక్టర్లను తీసుకుని కొడిచర్ల శివారులోని మంజీర నదికి తరలివెళ్లారు. పొతంగల్ గ్రామస్థులు ఇసుక ట్రాక్టర్లను అనుమతించకపోవడంతో వివాదం నెలకొంది. ఖాళీ ట్రాక్టర్లతో తహసీల్దార్ కార్యాలయానికి తరలివచ్చి తమ నిరసన తెలిపారు. తమ ప్రాంతం నుంచి ఇసుకను తరలిస్తు పొతంగల్ ట్రాక్టర్ యాజమానులు తమను అడ్డుకునే ప్రయత్నం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇసుక అనుమతులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గతంలో హద్దులు చూపించిన పొతంగల్ వాసులు ఇసుకను అక్రమంగా తరలించుకుని పోతున్నారని తెలిపారు. ఇసుకను అనుమతించవద్దని తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. వేబిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇరు గ్రామాల ట్రాక్టర్ల యాజమానులతో తహసీల్దార్ గంగాధర్ సమావేశమయ్యారు. సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ట్రాక్టర్ యాజమానులు శాంతించారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల ట్రాక్టర్ల యాజమానులు తదితరులు పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

బోధన్,జూలై28(ఆంధ్రజ్యోతి): ఈనెల31న జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీయూసీఐ రాష్ట్రనాయకులు మల్లేష్ అన్నారు.సోమవారం పట్టణంలోని మున్సిపాలిటీలో ఎన్ఎంఆర్,కాంట్రాక్ట్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికై 72రంగాల కార్మికుల వేతనాల సవరణకై నిరవధిక సమ్మె చేపడుతున్నామన్నారు. ఈ నెల 31న చలో కలెక్టరేట్ కార్యక్రమానికి కార్మికులంత అధిక సంఖ్యలో హజరైన విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అక్కయ్య, పట్టణ నాయకులు జ్ఞానేశ్వర్, నారాయణ, సురేష్, మహేష్, దత్తు, రవి తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్: కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని మాస్‌లైన్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ నెల 31న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఎంపీవో శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు హెల్త్ ఇన్సురెన్స్ సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని డిమాం డ్ చేశారు. ఆర్మూర్‌లో ఏఎల్‌వో ఆఫీస్ ముందు జరిగే ధర్నాకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూసిఐ సత్తెమ్మ, జిల్లా నాయకులు కిషన్, అప్పరావు, రాజేష్, నర్సింహ, దశరత్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నుల పంపిణీ



నోట్ పుస్తకాల పంపిణీ చేస్తున్న దృశ్యం

నవీపేట,జూలై28(ఆంధ్రజ్యోతి): మండలంలోని అభంగపట్నం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ సాప పండరి, ఎంఈవో అశోక్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, దయాకర్, గైని రాజేశ్వర్, భూమన్న, శివ కుమార్, జేదీద్య, సుధాకర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వినోద పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండలంలోని హసాకొత్తూర్ ఉన్నత పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం బాల్కొండ మండలానికి చెందిన ప్రముఖ పారి శ్రామిక వేత్త ఏనుగు దయానంద్‌రెడ్డి డెస్క్ బేంచీలను వితరణ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ధర్పల్లి సతీష్ కుమార్, సభ్యులు కిషన్ గౌడ్, వినోద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలోని జ్యోతిబాపులే పాఠశాలకు సోమవారం చిట్టాపూర్ గ్రామానికి చెందిన పారిశ్రామిక వేత్త ఎనుగు దయానంద్ రెడ్డి విద్యార్థులకు డుయల్ డెస్క్ బేంచీలను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేకాధికారి, ఉపాధ్యాయులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

నవీపేటలో ఉచిత దంత వైద్య శిబిరం

నవీపేట,జూలై28(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో సోమవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కవిత, ఎంఈవో అశోక్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, హెచ్ఎం,టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు మండల అధ్యక్షుడికి సన్మానం

ఆలూర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల మాల మహానాడు అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన అగ్గు క్రాంతిని సోమవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, మోతె చిన్నారెడ్డి, కల్లెం మోహన్, మర్కంటి మల్లేష్, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్, మోతే నారాయణ, పాల్గొన్నారు.

మైసమ్మగుడిని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న గ్రామస్థులు

ఎడపల్లి,జూలై28(ఆంధ్రజ్యోతి):ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలోని మైసమ్మ టగుడి, నాగమ్మ పుట్టను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం పోచారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పోచారం గ్రామస్థులు తహసీల్దార్‌కు దత్తాత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జానకంపేట, పోచారం శివారుల సరిహద్దులో గ్రామ రహదారి ప్రక్కన తాతల కాలం నుంచి మైసమ్మ గుడి, నాగదేవతల గుడులు ఉండేవని పోచారం గ్రామ మహిళలు నాగపంచమి రోజు ఇక్కడే నాగదేవతకు పాలు పోసి నాగపంచమి పండుగను జరుపుకునేవారని తెలిపారు. నాగ పంచమి సమీపిస్తున్న తరుణంలో నాగదేవత ఉన్న ప్రాంతాన్ని శుభ్రపరుచుదామని గ్రామస్థులు వెలితే అక్కడ పూర్తిగా జేసీబీతో కూల్చివేసి ఉన్నాయని తెలిపారు. మైసమ్మగుడిని, పుట్టను ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించి నాగపంచమి రోజున ఇక్కడ నాగదేవతను ప్రతిష్ఠించాలని లేని యెడల గ్రామస్థులందరూ పార్టీలకు, కులమతాలకు అతీతంగా ఉద్యమా న్ని ఉధృతం చేస్తామని గ్రామస్థులు తహసీ ల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

పదేళ్ల అనంతరం పేదల కల నెరవేరింది: కాంగ్రెస్



ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న పీసీసీ ప్రచార కమిటీ

ఆర్మూర్‌టౌన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పేద ప్రజల కల పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో నెరవేరిందని పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు కోల వెంకటేష్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 11, 12, 13,30,31,32,33 వార్డులలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. సొంత ఇళ్లు అనేది ప్రతీ ఒక్కరి కల అని పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌లకు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సి లర్ తాటి హన్మాండ్లు, లోకి రాజేశ్వర్, పులి గంగాధర్, మీసాల రవి, బట్టు శంకర్; కర్గం గంగాధర్, పాషా, శ్రీకాంత్, ప్రసాద్, చిక్కు, పింజ రవి, బాలకిషన్, భరత్‌గౌడ్, గోగికర్ శ్రీనివాస్, శివ, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

● బోధన్ ఏసీపీ శ్రీనివాస్



జల్లాపల్లి ఫారంలో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్

కోటగిరి,జూలై28(ఆంధ్రజ్యోతి): గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ హెచ్చరించారు. పొతంగల్ మండలంలోని జల్లాపల్లి ఫారం గ్రామంలో సోమవారం కమ్యూనిటీ కాంటాక్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. బోధన్ సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు గ్రామంలో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పత్రాలు లేని 52 ద్విచక్ర వాహనాలను, మూడు ఆటోలను సీజ్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరి వాహనపత్రాలు కలిగిఉండాలని సూచించారు. గ్రామంలో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే సమాచారం అందించాలన్నారు. సైబర్ క్రైమ్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. సెల్‌ఫోన్‌లలో వచ్చే ఓటీపీలను ఇతరులకు చెప్పవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రుద్రూరు సీఐ కృష్ణ, బోధన్ పట్టణ, రూరల్ సీఐలు విజయ్ బాబు, వెంకటనారాయణ, ఎస్ఐలు సునీల్, సాయన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరి మృతి



నారాయణ(ఫైల్)

కామారెడ్డిటౌన్, జూలై 28(ఆంధ్రజ్యోతి):కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్టేషన్‌రోడ్డులో సోమవారం ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరి మృతిచెందినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.తాడ్వాయి మండలం బ్రహ్మణపల్లికి చెందిన ఫైడా కుల నారాయణ(55) స్టేషన్ రోడ్డులో టీవీఎస్ ఎక్సెల్‌పై వెళ్తుండగా వెనుక నుంచి ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పట్టణ పోలీసులు తెలిపారు.

ఇద్దరికి జైలు శిక్ష

మోర్తాడ్, జులై 27 (ఆంధ్రజ్యోతి):మండలంలోని ఇద్దరికి జైలు శిక్ష విధించారు వివరాలలోకి వెళ్తే తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గోపిడి మురళి, మోర్తాడ్‌కు చెందిన జగన్నాథం సాయిబాబ ఇద్దరు వ్యక్తులు ఆదివారం రాత్రి మద్యం తాగి న్యూసెన్స్ చేసినందుకు గాను పోలీసులు అరెస్టు చేసి న్యాయాధికారి ముందు హాజరు పరుచగా ఆర్మూర్ స్పెషల్ సెకండ్ క్లాస్ జుడిషినల్ న్యాయాధికారి గట్టు గంగాధర్ జైలు శిక్ష విధించారని ఎస్సై రాము తెలిపారు. గోపిడి మురళికి నాలుగు రోజులు, జగన్నాథం సాయిబాబకు ఏడు రోజులు జైలు శిక్ష విధించారని ఎస్సై రాము తెలిపారు. మద్యం తాగి ఎవరు న్యూసెన్స్ చేయవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్సై సూచించారు.

అదుపు తప్పి లారీ బోల్తా



జుక్కల్ చౌరస్తా వద్ద బోల్తా పడిన లారీ

జుక్కల్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండలం జాతీయ రహదారి జుక్కల్ చౌరస్తా ప్రాంతంలో సోమవారం ఉదయం అదుపు తప్పి లారీ బోల్తా పడినట్లు డ్రైవర్ చందు తెలిపారు. పూర్తి వివరాలకు హైదరాబాద్ నుంచి నాందేడ్‌కు మార్బల్ రాళ్లతో లోడుతో వెళ్తున్న లారీ ఇంజన్‌లో ప్రాబ్లం రావడంతో లారీ బోల్తా పడినట్లు డ్రైవర్ తెలిపారు. బోల్తా పడిన సంఘటనలో డ్రైవర్ కిన్నెరకు ఎటువంటి గాయాలు కాలేదు.

మూడు సంవత్సరాల బాలుడి అదృశ్యం

ఆర్మూర్‌టౌన్,జూలై 28 (ఆంధ్రజ్యోతి):మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలోని గోవింద్‌పేట్ జంక్షన్ వద్ద శివప్రసాద్ అనే మూడు సంవత్సరాల బాలుడు అదృశ్యమైనట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్ తెలిపారు. పట్టణంలో పాత సామాన్లు ఏరుకుంటు జీవనంసాగిస్తున్న పుట్టగంగలక్ష్మీ ఈ నెల15న జక్రాన్‌పల్లి మండలం కొలిప్యాక్ గ్రామంలోని తన అక్క ఇంటికి వెళ్తుండగా రాత్రి కావడంతో జంక్షన్ వద్ద విగ్రహాల పక్కన పిల్లలతో కలిసి నిద్ర పోయింది. ఉదయం లేచే సరికి బాలుడు లేకపోవ డంతో చుటుపక్కల గాలించి పోలీస్‌లకు ఫిర్యాదు చేసింది. పుట్టలక్ష్మీ భర్త గత కొన్ని రోజుల క్రితం మరణించడంతో కూతురిని ప్రభు త్వ పాఠశాలలో చదివిస్తుందని తెలిసింది. బాలుడి ఆచూకీ తెలిసినవారు 8712659858, 8712659752, 8712578205 గల నెంబర్లను సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.

అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించారని ప్రజావాణిలో ఫిర్యాదు



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న గడుగు

సుభాష్‌నగర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి):నగరంలోని దుబ్బ ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారురాలు ఇంటికి వెళ్లి గడప పూజలో రాష్ట్ర వ్యవసాయ కమీషన్ సభ్యుడు గడుగు గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు గడ్డం జ్యోతితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనిఅడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సొంతింటి కలను నిజం చేసే విధంగా రూ.5లక్షల రూపాయలు నేరుగా లబ్ధిదారులకు అందిస్తుందని ఇందులో ఎవరికి రూపాయి ఇవ్వావల్సిన అవసరం లేదన్నారు. రూ.5లక్షల్లో మంచి ఇంటి నిర్మాణం చేసుకోవాలని ఆయన సూచించారు.

కోటగిరి: కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఎంపీడీవో చందర్ పరిశీలించారు. పలు ఇళ్లు బేస్‌మెంట్ లెవెల్ పూర్తి కాగా బిల్లుల కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. అనంతరం గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలించారు. మొక్కలు నాటడంతో పాటు సంరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: మండలంలోని పేపర్‌మిల్ గ్రామంలో అర్హులకు అందాల్సిన ఇందిరమ్మ ఇళ్లను అనర్హులకు అందించడంతో సోమవారం పేపర్‌మిల్ గ్రామస్థులు ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ముఖీద్ అనే వ్యక్తికి సొంత ఇల్లుతో పాటు వ్యవసాయ భూమి 15ఎకరాలు ఉందని, ధనవంతుడైన వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం ఏమిటని, నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించకపోవడంతో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అర్హులైన పేదలకు అందించాల్సిన ఇందిరమ్మ ఇళ్లను అధికారులు తప్పుదోవ పట్టిస్తూ అనర్హులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించడంతో కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన అధికారితో పాటు అనర్హులైన ముఖీద్‌కు కేటాయించిన ఇంటిపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని గ్రామస్థులు తెలిపారు.

కస్తూర్బాలో ఇంగ్లీష్ బోధన కోసం దరఖాస్తుల ఆహ్వానం

కోటగిరి,జూలై28(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో 2025-26 సంవత్సరానికి గాను ఇంగ్లీష్ బోధించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కస్తూర్బా పాఠశాల ఇన్‌చార్జి సవిత రాణి తెలిపారు. బీఏ, బీఎస్సీ, బీఎడ్ సెకండ్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ తప్పనిసరి ఉన్న వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తులను తమ కార్యాలయంలో అందించాలని ఆమె కోరారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

నూతన సహకార సంఘం ప్రారంభోత్సవం

మోస్రా,జూలై28(ఆంధ్రజ్యోతి): మోస్రా మండల కేంద్రంలో నూతన సహకార సంఘం ఎరువుల గిడ్డంగిని డీసీవో శ్రీనివాస రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా సహకార సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ రూ.37లక్షలతో నిర్మించిన సహకార సంఘం ఎరువుల గిడ్డంగిని అన్ని ఆధునాతన హంగులతో రైతులకు ఉపయోగకరంగా నిర్మాణం చేయబడిందని చైర్మన్ గుత్ప జగన్మోహన్‌రెడ్డి తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు,ఏవో రాజశేఖర్, ఎంపీడీవో శ్రీనివాస్, వైద్య అధికారి విజయ్, తహసీల్దార్ రాజేశ్వర్, గోవూర్ సహకార సంఘం చైర్మన్ పొట్టంగారి సుధాకర్‌రెడ్డి,మండల పరిధిలోని వివిధ కార్యాలయాల అధికారులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో బెల్టుషాపుపై ఎక్సైజ్ అధికారుల దాడి

ఎడపల్లి,జూలై28(ఆంధ్రజ్యోతి):ఎడపల్లి మండల కేంద్రంలోని గ్రంధాలయం ఎదుట నిర్వహిస్తున్న బెల్టుషాపుపై సోమవారం ఎక్సైజ్ అధికారులు దాడిచేసి బెల్టుషాపులో ఉన్న మద్యాన్ని సీజ్‌చేసి బెల్టుషాపు నిర్వహి స్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు తెలిపారు.

ఎరువుల గోదాంలు తనిఖీ

ఏర్గట్ల, జూలై 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎరువుల గోదాంలను సోమవారం మండల వ్యవసాయాధికారి వైష్ణవ్ తనిఖీ చేశారు. అందులో భాగంగా ఎరువుల స్టాక్ వివరాలు తెలుసుకొని పలు సూచనలు చేశారు. స్టాక్ వివరాలు ఎప్పటి కప్పుడు రైతులకు కనబడేలా ఉంచాలని, ఆధార్ ఆధారంగానే ఎరువుల అమ్మకాలు చేపట్టాలని, రైతులు అవసరమున్న మట్టుకే ఎరువులు తీసుకెళ్లాలని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వేల్పూర్,జూలై28: (ఆంధ్రజ్యోతి)వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామంలో ముగ్గురు బాదితలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. కాంగ్రెస్‌ప్రభుత్వము పార్టీలకతీతంగా అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నదని అన్నారు.చెక్కులు అదుకున్న వారిలో బీజేపి మండల అధ్యక్షుడు బేల్దారి చనవీన్‌తో పాటు మరోముగ్గురికి చెక్కులను అందజేశారు.కాంగ్రెస్‌నాయకులు ఉన్నారు.

ఏర్గట్లలో ఉచిత వైద్య శిబిరం

ఏర్గట్ల, జులై 27 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా మండలంలో డెంగీ కేసు నమోదు కావడంతో ఆశా వర్కర్‌లు ఇంటింటా తిరుగుతూ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ రక్షిత రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్‌లు కల్పన, పండరి, స్వప్న, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌లో డెంగీ కేసు నమోదు

భీమ్‌గల్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): భీమ్‌గల్ మున్సిపల్ పరిధిలోని రెండువ వార్డులో డెంగీ పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. దీంతో ఆరోగ్య, మున్సిపల్ అధికారులు అప్రమత్తం అయ్యారు. కాలనీలలోని పరిసరాల ప్రాంతాలను శుభ్రం చేయించి జాగ్రత్తలను చేపట్టారు. ఈ సందర్భంగా పరిసరా ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలం వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కాలనీవాసులతో సూచించారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి: సీపీఎం

ఆర్మూర్ , జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూములను కాపాడాలని సీపీఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ అన్నారు. సోమవారం ఆర్మూర్ పట్టణంలో సీపీఎం ఆర్మూర్ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మూర్ మున్సిపాల్ పరిధిలో గల ప్రభ్తువ భూములు చెరువులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ఆర్మూర్ పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య, సీపీఎం జిల్లా కమిటి సభ్యురాలు సుజాత, నాగరాజు, గంగాధర్, భూమన్న, ఓంకార్, కుల్దీర్ శర్మ, గణేష్, పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సర్వీస్‌బుక్‌ల అప్‌డేట్

వేల్పూర్,జూలై 28:(ఆంధ్రజ్యోతి)వేల్పూర్‌లో ప్రభుత్వ జిల్లా పరిషత్ కాంప్లెక్స్ పాఠశాల పరిధిలోని ఉపాధ్యాయుల సర్వీస్ బుక్‌లను అప్‌డెట్ చేసే కార్యక్రమాన్ని పీఆర్టీయూ అధ్వర్యంలో సోమవారం చేపట్టారు. అప్‌డెట్ చేసిన సర్వీస్‌బుక్‌లపైన కాంప్లెక్స్ హెచ్‌ఎం రాజన్న సంతకాలు చేసిన వాటిని ఉపాధ్యాయులకు ఎంఈవో రేణుక హెచ్‌ఎం రాజన్నలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్ష ప్రధు కార్యదర్శులు బి దేవానందం, వి నర్సింహరావు, రాష్ట్ర అసోసియెట్ అధ్యక్షులు విజయ్ కుమార్, కార్యదర్శి దత్త ప్రసాద్, మండల కార్యదర్శులుపాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



బాధితకుటుంబాన్ని పరామర్శిస్తున్న మల్లికార్జున్ రెడ్డి

కమ్మర్‌పల్లి,జూలై28:(ఆంధ్రజ్యోతి) కమ్మర్‌పల్లి మండలకేంద్రానికి చెందిన రైతు దుంపల్ల పెద్ద సాయన్న ఇటీవల గుండెపోటుతో మరణించగా ఆయన కుటుంబ సభ్యుల ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బద్దం రమేష్ రెడ్డి, నాయకులు రెంజర్ల గంగాధర్, చింత ప్రవీన్ కుమార్, సున్నం మోహన్, ఆల్గొట్ బలరాం, కొత్తపల్లి గణేష్, నూకల మల్లేష్ యాదవ్, కొత్తపల్లి లక్ష్మీనర్సయ్య, అరుణ్, రాజేందర్, శ్రీరాముల శ్రవన్, కార్యకర్తలు ఉన్నారు.

పండుగల్లో డీజేలను వినియోగించొద్దు

ఆర్మూర్‌టౌన్ ,జూలై 28(ఆంధ్రజ్యోతి):ప్రజలఆరోగ్య దృష్ట్యా రాబోవుపండుగలలో డీజేలనువినియోగించరాదని ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్ తెలిపారు.సోమవారం పట్టణంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీపీఆదేశాల మేరకు డీజే యజమానులతో సమా వేశం నిర్వహించారు.డీజేలను ఏర్పాటుచేస్తేచట్టపరమైనచర్యలు తీసుకొని డీజేనుసీజ్ చేయ డం జరుగుతుందని ముందస్తుఅడ్వాన్సుగా డబ్బులుతీసుకొని ఇబ్బందులు పడొద్దని అన్నారు.

150 మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి



క్యూ పద్ధతిలో నిలబడి రైతులు (ఫైల్)

జుక్కల్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మండలంలో వివిధ గ్రామాలలో ఖరీఫ్ సీజన్లో సాగు చేస్తున్న పంట లకు ఇప్పటి వరకు 150 మెట్రిక్ టన్నుల యూరియా సొసైటీ ద్వారా దిగుమతి చేసుకున్నట్లు మండల వ్యవసాయ అధికారి మహేశ్వరి తెలిపారు. జుక్కల్ మండలంలో 250 మెట్రిక్ టన్నుల యూరియా, ఎరువులు అవసరం ఉంది. రైతుల అవసరాన్ని బట్టి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపి ఎరువులను సొసైటీ ద్వారా దిగుమతి చేసుకుంటున్నట్లు ఆమె అన్నారు. జుక్కల్ మండలంలో రైతులు ఆరుతడి పంటలు సాగు చేస్తారు. పత్తి, పెసర, మినుము, కంది అంతర్ పంటలు సాగు చేస్తూ రైతులు తక్కువ పెట్టు బడితో ఎక్కువ లాభాలు పొందుతున్నారు. ఆరుతడి పంటలకు రైతులు యూరియా ఎరువులు అధికంగా వాడుతుంటారు. గత నెల రోజుల క్రితం యూరియా, ఎరువులకు అధిక డిమాండ్ ఉండడంతో సొసైటీ ద్వారా రైతులు ప్రతి రైతుకు పాస్ బుక్ ద్వారా రెండు బస్తాలు సొసైటీ అధికారులు పంపిణీ చేశారు. యూరియా డిమాండ్ దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తూ యూరియాను దిగుమతి చేస్తున్నారు. కౌలనాల ప్రాజెక్టు ఉండడంతో రైతులు అక్కడక్కడ వరి పంట సాగు చేస్తున్నారు. వర్షాలు కురవడంతో నాట్లు వేస్తున్న రైతులు కాంప్లెక్స్ ఎరువుతో పాటు యూరియా ఎరువులు వాడుతున్నారు. జుక్కల్ మండలంలో సొసైటీ ద్వారా ఎరువులు ఎమ్మార్పీ ధరకు విక్రయించడంతో రైతులు ఎరువులను ఆసక్తిగా కొనుగోలు చేస్తున్నారు. ఎరువులు ఉండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

బీర్కూర్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన సీఐ



సీఐని సన్మానిస్తున్న పోలీసు సిబ్బంది

బీర్కూర్,జూలై28(ఆంధ్రజ్యోతి):బీర్కూర్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం బాన్సువాడ రూరల్ సీఐ తిరుపయ్య తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు సంభందించిన రికా ర్డులను పరిశీలించారు. క్రైమ్ దొంగతనాలు, పేకాట తదితర విషయాల గురించి ఎస్సైరాజశేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఐను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు శశి కాంత్, కాంత్ రెడ్డి, శంకర్, లాయక్, రఘు, ప్రవీణ్, పృథ్వి రాములు, తదితరులు పాల్గొన్నారు.



బోర్లం ఆది బసవేశ్వర ఆలయంలో స్వామివారికి పూజలు చేస్తున్న దృశ్యం

బోర్లం ఆది బసవేశ్వరాలయానికి భక్తుల తాకిడి

బాన్సువా రూరల్, జూలై 28(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామంలోని ఆది బసవేశ్వర ఆలయంలో శ్రావణ సోమవారం పురస్కరించుకుని భక్తులు తెల్లవారుజామున నుంచే బవేశ్వరుడి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సద్గురు సోమలింగ శివాచార్య ఆధ్వర్యంలో హోమ కార్యక్రమాలతో పాటుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వమించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అరచకులు శ్రీధర్, భక్తులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు రిపోర్ట్ ఇచ్చిన స్కానింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలి

భిక్కనూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): తనకు స్కానింగ్‌లో తప్పుడు రిపోర్ట్ ఇచ్చిన కామారెడ్డి శ్రీకాంత్ సన్‌రైజ్ డయాగ్నోస్టిక్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలని మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన రాజాగౌడ్ సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో తహసీల్దార్ సునీతకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కానింగ్ రిపోర్ట్‌లో తప్పుడు సమాచారం ఇవ్వడంతో తాను అనారోగ్యం పాలయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తనకు తప్పుడు రిపోర్ట్ ఇచ్చిన డయాగ్నోస్టిక్ సెంటర్ నిర్వాహకులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరారు.

వణికిస్తున్న డయేరియా

- ఇటీవల దేమికలాన్‌లో 14 మందికి అతిసారం
- పలు గ్రామాల్లో నీటి, ఆహార కలుషితంతో వాంతులు,విరోచనాలు
- గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించడం లేదంటూ విమర్శలు
- ప్రజలు పరిశుభ్రతపై దృష్టి సారించాలంటున్న వైద్యులు

కామారెడ్డిటౌన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఏటా వర్షాకాలం వచ్చిదంటే కొత్త నీటితో పాటు వ్యాధులు వస్తాయి. అందులో ప్రధానమైనది డయేరియా (అతిసారం) వ్యాధి. తాగేనీరు ఇతర జల వనరులు పరిశుభ్రంగా లేకపోవడం కలుషిత ఆహారం తీసుకోవడం వంటి పలు కారణాలతో డయేరియా వ్యాపిస్తుంది. కొన్ని సందర్భాల్లో ఈ వ్యాధి ప్రాణాంతకంగా మారుతుంది. ఈ వ్యాధి వల్ల ప్రతియేటా జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలల్లోని ప్రజలు వాంతులు, విరేచనాలతో మంచాన పడుతుంటారు. వారం రోజుల కిందట తాడ్వాయి మండలం దేమికలాన్‌లో 14 మంది వరకు డయేరియా భారిన పడి ఆసుపత్రులలో చికిత్స పొందారు. పలు గ్రామాల్లో ఇప్పటికి పరిసరాల పరిశుభ్రత పాటించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లపై నీరుచేరడం, పైప్‌లైన్‌ల ద్వారా మురికి నీరు సరాఫరా అవడం లాంటివి జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కామారెడ్డి పట్టణంలోని పలు కాలనీలలో అప్పుడప్పుడు మున్సిపల్ నీటి సప్లయ్‌లో తోక పురుగులు, నీరు రంగుమారి సరాఫరా అవుతుందని ప్రజలు పేర్కోంటున్నారు.

నీటి, కలుషిత ఆహారంతో డయేరియా

వర్షాకాలంలో పారిశుధ్య లోపం, నీటి, కలుషిత ఆహారంతో అతిసారం ప్రభలుతుంది.వర్షాకాలం వచ్చిందంటే చాలు ప్రతి ఏటా కామారెడ్డి జీజీహెచ్‌కు నిత్యం 5-10 మంది వరకు డయేరియా కేసులు నమోదు అవుతుంటాయి. తండాలు, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువగా కేసులు నమోదు అవుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లెక్కలు చెబుతున్నాయి. వర్షాలతోనే కాకుండా ఈ మధ్యకాలంలో అభివృద్ధి పనుల్లో భాగంగా జిల్లా కేంద్రంతో పాటు, గ్రామాల్లో ఎక్కడిక్కక్కడ గుంతలు తవ్వేయడంతో కోనిచోట్ల తాగునీటి పైపులు, ధ్వంసమై పైపులైన్‌లలో మురుగు నీరు కలిసి నీరు కలుషితమవుతున్నది. గ్రామాలు, పట్టణ ప్రాంతాలల్లో పారిశుధ్య సిబ్బంది క్లోరిన్ కలపడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఇవే కాకుండా కోన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చెరువులు, బావులు, బోర్లవద్ద ప్రజలు సహజంగా బట్టలు ఉతుకుతుంటారు. ఈ సీజన్‌లో ఈగలు, దోమల విజృంభణ ఎక్కువగా ఉంటుంది. దీంతో అతిసార వంటి వ్యాధులు అధికంగా సోకుతుంటాయి. ఇక ఆహారంపై తగిన మూతలు పెట్టకపోవ డం, కడగకుండా పండ్లు తిన డంతో ఈ వ్యాధి భారిన పడి వాంతులు, విరోచనాలు, కడుపునొప్పి, మూత్రవిసర్జన తగ్గిపోవ డం లాంటి లక్షణాలతో ఆసుపత్రిలో చేరుతుంటారు.

డయేరియా వ్యాధి లక్షణాలు .. నిర్ధారణ

డయేరియా భారిన పడిన వారు డీహైడ్రేషన్‌కు గురై శరీరంలో నీటిశాతాన్ని కోల్పోతారు. వాంతులు,విరోచనాలతో పాటు జ్వరం రావడం, కళ్లు లోపలికి వెళ్లడం,చర్మం సాగే గుణం కోల్పొవడం, గొంతు భొంగురుగా మారడం, ఊపిరి వేగంగా పీల్చడం, విరోచనాలకు వెళ్లే ముందు తీవ్రమైన కడుపునొప్పి రావడం, తీవ్రమైన దాహం, నోరు తడరిపోవడం, మూత్ర విసర్జన తగ్గడం వంటివి కన్పించడం వల్ల శరీరంలోని నీరు లవణాలుబయటకు వెళ్లి మనిషి నిరసించిపోతాడు. ఈ వ్యాధిని విరేచనం, రక్తపరీక్షల ద్వారా గుర్తించి రక్తంలో ఎంతమేర లవణాలు ఉన్నాయో చూసి డాక్టర్లు నిర్ధారణ చేస్తారు.



ఇట-ఈవల డయేరియా భారిన పడి చికిత్స పొందిన దేమికలాన్‌వాసులు (ఫైల్)

పరిసరాల పరిశుభ్రత గాలికి..

గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోను పరిసరాల పరిశుభ్రత అంతంతమాత్రంగానే ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు ఈ సీజన్‌లో అప్రమత్తంగా ఉండాల్సి ఉండగా వారికి నచ్చిన సమయానికి రావడం వెళ్లడం చేస్తుండడంతో పారిశుధ్య నిర్వహణ, నీటి కలుషితంపై పట్టించుకునేవారే కరువవుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పలుచోట్ల నీటి నిల్వలు, దుర్గంధ భరితమైన ప్రదేశాలలో కనిపిస్తున్నాయి. నీటి నిల్వలు లేకుండా చూడడంతో పాటు చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సి ఉన్న పలు గ్రామాల్లో సిబ్బంది అంతంతమాత్రంగానే చర్యలు తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలు సైతం ఇంటి చుట్టుపక్కల మురికినీరు నిలుస్తున్న కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు. దీంతో ఈగలు ఎక్కువగా కావడంతో పాటు కలుషితమైన నీటిని తాగడంతో వాంతులు, విరోచనాల భారిన పడుతున్నారు.

వ్యాధి సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు..

ఎల్లప్పుడు సురక్షితమైన కాచ్చి చల్లార్చిన నీటిని తాగాలి. చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. చేతిపంపులు, మున్సిపల్ నల్లాల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఇంటి లోపల ఆహరపదార్థాలపై మూతలు ఉంచాలి. ఇళ్లలోని వాటర్ ట్యాంక్‌లను ఎప్పటికప్పుడు శుభ్ర పరుస్తు నీటి నిల్వలను లేకుండా చూసుకోవడమే కా కుండా వ్యాధి సోకినప్పుడు వాంతులు, విరోచనాలు అధికంగా ఉంటే సొంత వైద్యం మానుకోని వైద్యులను సంప్రదించాలి. డాక్టర్ల సూచన మేరకు వ్యాధి ఉన్న సమయంలో ఉప్పు, పంచదార కలిపిన నీరు,ఓఆర్ఎస్ ద్రావణంను తీసుకోవాలి.

టీటీడీలో భక్తిశ్రద్ధలతో గోదాదేవి తిరు నక్షత్ర మహోత్సవం



టీటీడీలో గోదాదేవిని అలంకరించిన దృశ్యం

బీర్కూర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మాపూర్ గ్రామ సమీపంలోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో సోమవారం గోదాదేవి తిరునక్షత్ర మహోత్సవం వైభవంగా నిర్వహించారు. గోదా దేవి అమ్మవారికి పంచామృతాభిషేకం, సేవాకాలం, నివేదన, నీరాజనం, పల్లకి సేవ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

భిక్కనూరు, జూలై 28 (ఆంధ్రజ్యోతి): జంగంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు సార్గు లింగం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆయన కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేసినట్లు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అత్తెల్లి శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి నివాళులు అర్పించి ఆయన కుటుంబసభ్యులను బీఆర్ఎస్ నాయకులు ఓదార్చారు.

కేజీబీవీ,ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసిన ఆర్డీవో



నాగిరెడ్డిపేట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను, ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహా రెడ్డి తనిఖీ చేశారు. కేజీబీవీ పాఠశాలలో రికార్డులను, వంటశాల గదిని ఆయన పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, పాఠశాలలో పరిశుభ్రత పాటించాలని ఆయన పాఠశాల స్పెషల్ ఆఫీసర్ గీతను ఆదేశించారు. విద్యార్థినులు చదువుపైనే ప్రత్యేక దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన విద్యార్థులను కోరారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. రోగుతులతో మాట్లాడి ఆస్పత్రిలో వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా? కుక్కకాటుకు, పాము కాటుకు సంబంధించిన ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయా అంటూ స్థానిక డాక్టర్ సృజన్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయని కుక్క కాటుకు, పాము కాటుకు సంబంధించిన ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ సృజన్ కుమార్ ఆర్డీవో కు వివరించారు. మండలంలో ఏమైనా డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయా అంటూ డాక్టర్‌ను ప్రశ్నించగా ఇప్పటి వరకు డెంగ్యూ కేసులు నమోదు కాలేదని డాక్టర్ ఆర్డీవోకు వివరించారు. రోగులకు అవసరమైన మందులన్నీ అందుబాటులో ఉంచాలని రోగులకు అందుబాటులో ఉంటూ సరియైన వైద్య సేవలు అందించాలని ఆయన వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఆర్ఐ. మహ్మద్ తదితరులున్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు



ఎక్లారాలో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మద్నూర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన వా రందరికీ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు మద్నూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరాస్ సాయిలు పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతరావు ఆదేశాలు మేరకు గ్రామ గ్రామాన కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. సోమవారం మండలంలోని ఎక్లారా, రుషేగావ్ గ్రామాల్లో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కొండ గంగాధర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, దేవిదాస్ పటేల్, మాజీ సర్పంచ్ విఠల్ గురుజీ, సీనియర్ నాయకులు హన్మాండ్లు, స్వామి, బండి హనుమాన్లు, మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వట్నాల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న నాయకులు

తాడ్వాయి: కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు అందించే తెల్ల రేషన్ కార్డులను సోమవారం మండలంలోని వివిధ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేసినట్లు మండల అధ్యక్షుడు జూకంటి వెంకట్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని కరడ్ పల్లి, ఎర్ర పహాడ్, నందివాడ, తాడ్వాయి వివిధ గ్రామాల్లో రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా పలు అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని నాయకులు అన్నారు. ఇందులో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గైని రాజేందర్ మాజీ సర్పంచ్ మురళి, ఆయా గ్రామాల కార్యదర్శులు, గ్రామస్తులు మైసయ్య, గఫూర్ గాండ్ల రవి, వడ్ల గణేష్, మేకల స్వామి, రవి, సాయిలు, గొల్ల లక్పతి ఉన్నారు.

బిచ్కుంద: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అర్హులైన పే దలందరికి కొత్తగా రేషన్‌కార్డులు అందించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కొత్తగా మంజూరైన కొత్తరేషన్‌కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిందంటే తప్పకుండా అమలుపరిచి తీరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతుల లింగారాం, గంగాధర్, అశోక్,ఖలీమ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న నాయకులు

ఆగుతూ..సాగుతూ..

- అసంపూర్తిగా వెల్మల్ - ఆలూర్, నందిపేట - జోర్‌పూర్ బ్రిడ్జి పనులు
- గత ఇబ్బందులే తలెత్తుతాయంటున్న ప్రయాణికులు

నందిపేట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్మల్ - ఆలూర్ గ్రామాల మధ్య చెరువు దగ్గర అలాగే నందిపేట మండల కేంద్రంలో మార్కండేయ మందిరం, దేవమ్మ ఆలయాల మధ్య నిర్మించిన బ్రిడ్జీ నిర్మాణంలో ప్రయాణికులకు తిప్పలు ఇంకా తప్పడం లేదు. రెండేళ్ల నుంచి పనులు కొనసాగుతూ వస్తున్నాయి. గడువులు తీరినా సంబంధిత కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయడం లేదు. అధికారులు ఈ వంతెన నిర్మాణంపై మీనావేశాలు లెక్కిస్తున్నారు. ఇప్పటికి తెట్టరాయి కట్టలేదు. సపోర్ట్ స్తంభాలు పెట్టలేదు. తారు పోయలేదు. గట్టిగా వర్షం కురిస్తే కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. ఈపాటికే అడపా దడపా కురుస్తున్న వర్షాలకు రంధ్రాలు పడ్డాయి. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడివర్షం నీరు నిండుతోంది. అందులో నుంచే వాహనాలు వెళ్లడంతో సర్కస్ ఫీట్లు చేయాల్సి వస్తోంది. అయినా ప్రయాణికులు అసంపూర్తి వంతెన పైనే ప్రయాణం చేస్తున్నారు. దీంతో ప్రయాణీకులకు అవస్థల మీద అవస్థలు పడుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. నందిపేట మండలంలోని వెల్మల్ - ఆలూర్ గ్రామాల మధ్య చెరువు వద్ద వర్షం కురిస్తే రాకపోకలకు అంతరాయం కలిగేది. వర్షం నీరు చెరువులోకి వెళ్లడంతో ప్రయాణం ఇబ్బందిగా ఉండేది. అలాగే నందిపేట మండల కేంద్రంలోని మార్కేండేయ మందిరం, దేవమ్మ ఆలయాల మధ్య అలుగు పరిస్థితి అంతే ఉండేది. వర్షాకాలంలో అధిక వర్షాలు కురిస్తే ఆ గ్రామాలకు వెళ్లడం గగనమౌతున్న తరుణంలో ప్రజా ప్రతినిధుల ఒత్తిడి మేరకు ఆర్‌అండ్‌బీ అధికారులు నిధులు మంజూరు చేశారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ ఆలసత్వంతో చేయడంతో కొనసాగుతూ వస్తున్నాయి. రెండేళ్ల నుంచి పనులు నిర్మాణంలో ఉన్నాయి. వర్షా కాలం వచ్చినా ఇప్పటికి తెట్టరాయి కట్టలేదు, సపోర్టు స్తంభాలు పెట్టలేదు. ఇంకా తారు పోయలే లేదు. ఇటీవల కొద్దిపాటి వర్షంకే సైడ్ వాల్ కోతకు గురైంది. పనులు వేగిరం చేసి ప్రయాణీకులు తిప్పలను తప్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



కోతకు గురైన వెల్మల్-ఆలూర్ వంతెన పనులు



నందిపేట బ్రిడ్జికి తెట్టరాయి కట్టని దృశ్యం



డిచ్‌పల్లి బస్టాండ్

అధ్వానంగా డిచ్‌పల్లి బస్టాండ్

● ఆదాయంపై ఉన్న శ్రద్ధ.. సౌకర్యాలపై లేదు

డిచ్‌పల్లి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి బస్టాండ్‌లో కనీస వసతులు లేక ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. బస్టాండ్‌కు చెందిన మడిగెలు కొంత కాలంగా వృధాగా ఉంటున్నాయి. నూతన మడిగెలు నిర్మిస్తామని ఆర్టీసీ అధికారులు వ్యాపారస్థులను ప్రస్తుతం ఉన్న మడిగెలు ఖాళీ చేయించారు. రెండేళ్ల నుంచి ఖాళీగా ఉంటున్నాయి. పూర్తిగా శిథిలావస్థలో ఉన్న పాత మడెగెలకు అద్దెలు అధికంగా నిర్ణయించడంతోనే ఈ మడిగెలు తీసుకోవడానికి వ్యాపారస్థులుమందుకు రావడం లేదు. ఈ శిథిలావస్థలో ఉన్న మడెగలను కూ ల్చి వేసి నూతన కాంప్లెక్స్‌ను నిర్మించి అద్దెలు తగ్గించాలని వ్యాపారస్థులు కోరుతున్నారు. ఇలా చేస్తేనే ఆర్టీసీకి ఆదాయం సమాకురుతుందని ఖాళీగా ఉంటే ఆదాయం సైతం రాకుండా పోతుందని వ్యాపారస్థులు పేర్కొంటున్నారు. అదే విధంగా బస్టాండ్ ఆవరణలో ముళ్ల పొదలు, పిచ్చి గడ్డి పెరిగి అపరిశుభ్రంగా తయారైంది. రాత్రి సమయాల్లో లైట్లు వెలగకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో ఆర్టీసీ బస్సులు సైతం బస్టాండ్ లోకి రావడం లేదని ప్రయాణికులు తెలుపుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో కంట్రోలర్ లేకపోవడంతో కనీసం బస్సుల సమాచారం ఇచ్చే నాథుడే కరువయ్యారు. వెంటనే కంట్రోలర్‌ను నియామించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఆగని ఎక్స్‌ప్రెస్ బస్సులు

డిచ్‌పల్లిలో హైదరాబాద్ వెళ్లే ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్‌లగ్జరీ బస్సులు ఆపాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఇక్కడ తెలంగాణ విశ్వవిద్యాలయంతో పాటు, ఏడో బెటాలియన్, సీఎంసీ మెడికల్ కళాశాలలు ఉన్నాయని ఉద్యోగులు ఇతర జిల్లాల నుంచి వస్తుంటారు కావున ఎక్స్‌ప్రెస్, డిలక్స్, సూపర్‌లక్సరి బస్సులను ఆర్టీసీ బస్టాండ్‌లో స్టాప్ కేటాయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



మూసివున్న దుకాణ సముదాయాలు

వ్యాధుల కాలం.. జర భద్రం

● పారిశుధ్య పనులు లోపించి చిత్తడిగా మారిన రోడ్లు

బోధన్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో జోరుగా వర్షాలు కురుస్తుండడం, పల్లెలు, పట్టణాల్లో పారిశుధ్య పనులు లోపించి రోడ్లన్నీ చిత్తడిగా మారుతున్నాయి. డ్రైనేజీలు సరిగా లేని చోట మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లుతుంది. ప్రతి ప్రాంతాల్లో గుంతలు, ఖాళీ ప్రదేశాలలో నీరు నిలిచి దోమలు, ఈగలకు నిలయంగా మారుతున్నాయి. ఈ క్రమంలోనే కీటక జనిత వ్యాధులతో పాటు వర్షాకాలంలో సీజన్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటివి వ్యాపించే ప్రమాదముందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా మారుమూల గ్రామాలు, మురికి వాడల్లో పారిశుధ్య సమస్యలు లోపిస్తున్నాయి. ఈ ప్రాంతాల్లోనే సీజనల్ వ్యాధులు సోకే వ్యాధులు అధికంగా ఉండడంతో అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ పేర్కొంటుంది.

● అపరిశుభ్రత వాతావరణంతో పెరుగుతున్న దోమల బెడద

ఇటీవల కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో ఎక్కడ చూసిన లోతట్టు ప్రాంతాలు వర్షపు నీటితో అపరిశుభ్ర వాతావరణం కనిపిసుంది. దోమలకు ఆవాసాలకు పరోక్షంగా మనమే సహకరిస్తున్నాం. పల్లెలు, పట్టణాల్లో ఎక్కడికక్కడే చెత్త కుప్పలు, మురుగు కాలువలు పేరుకుపోయి వాటికి ఆవాసాలుగా మారాయి. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో రోగాలకు కేంద్ర బిందువుగా దర్శనమిస్తున్నాయి. అలసత్వం వహిస్తే ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో దోమకాటు నుంచి తప్పుకోవాలంటే అప్రమత్తంగా ఉండడమే మొదటి మందు. పారిశుధ్య సిబ్బందితో పాటు మనవంతుగా పరిశుభ్రమైన వాతావరణాన్ని ఉంచుకుంటేనే వ్యాధులు దరి చేరవు. ముఖ్యంగా చిన్న పిల్లల విషయంలో మరి జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైన ఉంది. ప్రతి ఒక్కరు వ్యాధి లక్షణాలను వాటి కారణాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి.



బోధన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులు

● వ్యాధులు, లక్షణాలు, వాటి చికిత్స

డెంగీ: ముఖ్యంగా వర్షాకాలంలో దోమకాటు వల్ల ఈ బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని వైద్యులు పేర్కొంటున్నారు. డెంగ్యూ జ్వరం వచ్చిదంటే సకాలంలో చికిత్స తీసుకుంటే ప్రాణాలకు ముప్పు ఉండదు. వ్యాధికి ఆర్బోవైరస్ జాతికి చెందిన అతి సూక్ష్మమైన వైరస్ కారణం, ఈ వైరస్ ఈజిప్టి ఏడీఎస్ జాతికి చెందిన టైగర్ దోమగా పిలవబడే దోమ ద్వారా రోగస్తుల నుండి ఆరోగ్యవంతులకు సంక్రమిస్తుంది. ఏడీస్ దోమలు పగటి పూటనే మనుషులను కుడతాయి. కుట్టిన 5 నుంచి 10 రోజుల్లో వ్యాధి లక్షణాలు బయట పడతాయి. ఆకస్మికంగా తీవ్రమైన జ్వరం రావడంతో పాటు టెంపరేచర్ ఎక్కువగా ఉండి విపరీతమైన తలనొప్పితో పాటు కంటి లోపల నొప్పి వచ్చి కదిలికలు తగ్గుతాయి. కీళ్ల, కండరాల నొప్పులు ఉంటాయి. రక్త పరీక్షల్లో తెల్ల రక్తకణాలు తగ్గిపోతాయి. యాంటీ డెంగ్యూ, యాంటీ బాడీలతో రోగ నిర్ధారణ చేయవచ్చు. పరీక్ష పద్దతిలో చికిత్స విధానం వుంటుంది. రోగులకు నోటీ ద్వారా, రక్తనాళాల ద్వారా ద్రవాలను పంపించుకుంటూ మధ్యలో ప్లేట్‌లెట్స్ ఎక్కిస్తారు.

వర్షాకాల వ్యాధులతో జర జాగ్రత్త

మద్నూర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : వర్షాకాలంలో చిన్నలు, పెద్దలు జాగ్రత్తలు తీసుకుంటే రోగాలు దరి చేరవని డోంగ్లి ఆయుష్ వైద్యురాలు ప్రసన్న సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడి భవనంలో చిన్నారులకు వారి తల్లిదండ్రులకు వర్షాకాలం వ్యాధులపై అవగాహన కల్పించారు. చిన్నపాటి వర్షాలకు దోమలు పుట్టుకొస్తాయని వీటితో అన్నిరకాల వ్యాధులు సోకుతాయని దోమలు పెరగకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. కలుషిత నీరు తాగితే అనేక రోగాలు వస్తాయని మనుషులకు వచ్చే సగానికి పైగా జబ్బులు కలుషిత తాగునీటితోనే వస్తాయని అతిసారా, కలరా, టైఫాయిడ్ ,కామెర్లు, డెంగ్యూ లాంటి వ్యాధులు వ్యా పిస్తాయని, దోమలతో మలేరియా, డెంగ్యూ, చి కున్ గునియా, మెదడువాపు వ్యాధులు వస్తాయని మన ఇండ్లలో నీటి ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని మురుగు కుంటలు లేకుండా చూ సుకోవాలని పేర్కొన్నారు. మన పరిసరాలను ప రిశుభ్రంగా ఉంచుకోవాలని మురుగు గుంతల లో దోమలు చేరే విజృంభించే అవకాశాలు ఉం టాయని ఎప్పటికప్పుడు తమ పరిసరాలలో ఉన్న మురికి గుంతల్లో నీళ్లు నిలవకుండా చూ సుకోవాలని సూచించారు.



డోంగ్లి అంగనవాడి కేంద్రంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యురాలు

సీసీ రోడ్లు, డ్రైనేజీల కోసం సబ్‌కలెక్టర్‌కు వినతి

బాన్సువాడటౌన్ , జూలై 28 (ఆంధ్రజ్యోతి) : బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీలో అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీల కోసం సోమవారం కాలనీవాసులు సబ్‌కలెక్టర్ కిరణ్మయికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన సబ్‌కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజును పిలిపించి పనుల పూర్తయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు తదితర లున్నారు.

వ్యవసాయ యంత్రాలను పరిశీలించిన ఆగ్రోస్ చైర్మన్



వ్యవసాయ యంత్రాలను పరిశీలిస్తున్న ఆగ్రోస్ చైర్మెన్ కాసుల

బాన్సువాడటౌన్ , జూలై 28 (ఆంధ్రజ్యోతి) : గుజరాత్ రాష్ట్రంలోని రాజ్‌కోట్‌లో గల ఫ్యాక్టరీలో గల వ్యవసాయ యంత్రాలను తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్ పరిశీలించారు. రటావేటర్, కల్టివేటర్ , సీడ్ గ్రైనేర్ తదితర పరికరాలను పరిశీలించారు. ఆయనతో పాటు జనరల్ మేనేజర్ యూనూస్ , మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్ తదితరులున్నారు.

శబరిమాత ఆశ్రమంలో భగవద్గీత పారాయణం

తాడ్వాయి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీ సద్గురు శబరిమాత ఆశ్రమంలో సోమవారం భగవద్గీత పారాయణాన్ని నిర్వహించినట్లు ఆలయ భక్తులు తెలిపారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు వచ్చి భగవద్గీత పారాయణాన్ని చేసినట్లు వారు తెలిపారు. అనంతరం ఆశ్రమానికి వచ్చిన శాంతానంద స్వాముల వారిని భక్తులు గ్రామస్తులు శాలువాలతో సత్కరించారు. అనంతరం పారాయణ చేసిన భక్తులకు శాలువాలతో సత్కరించారు. వచ్చిన భక్తులకు భోజనవసతి కల్పించారు. ఇందులో ఆలయ భక్తు లు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



శాంతనంద స్వాముల వారికి శాలువాతో సత్కరిస్తున్న భక్తులు

కాంగ్రెస్ పార్టీలో చేరిక



కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు

తాడ్వాయి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మండల అధ్యక్షుడు జూకంటి వెంకట్‌రెడ్డి తెలిపారు వీరిని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తన నివాసంలో పార్టీ కండువా కప్పి కార్యకర్తలను ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వీరు తెలిపారు. ఇందులో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

విద్యార్థులకు స్కూల్‌బ్యాగుల పంపిణీ



బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మద్నూర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి) : డోంగ్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యువర్స్ లైఫ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛందసంస్థ చైర్మన్ శ్రీరంగ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తమ స్వచ్ఛందసంస్థ తరఫున ఉచితంగా బ్యాగులను పంపిణీ చేస్తున్నామని, ఇదేవిధంగా పాఠశాలలకు కావాల్సిన ఫర్నిచర్, ఫిల్టర్ వాటర్‌లను సైతం ఆయా పాఠశాలల్లో పంపిణీ చేసినట్లు తెలిపారు. డోంగ్లి మండల విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారుతి, సచిన్ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే చిత్ర పటానికి క్షీరాభిషేకం



ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొన్ని రోజులుగా గైనకాలజిస్టు వైద్యురాలు లేక రోగులకు సరైన చికిత్స అందడం లేదు. ఇటీవల ఇన్‌చార్జి మంత్రి సీతక్క అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు ఆసుపత్రిలో వైద్యుల కొరత, గైనకాలజిస్ట్ లేక రోగులకు వైద్యం అందడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అధికారులు ముగ్గురు గైనకాలజిస్టు వైద్యులను నియమించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సాయిబాబా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు సత్యనారాయణ, పద్మ శ్రీకాంత్, మాజీ సర్పంచులు కౌన్సిలర్లు నాయకులు, విద్యాసాగర్, బొండ్ల సాయిలు, గోపి కృష్ణ, శ్రీనివాస్, స్వరూప, బెస్త మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ సీట్లకు దరఖాస్తు చేసుకోవాలి

సదాశివనగర్, జూలై 28(ఆంధ్రజ్యోతి): సదాశివనగర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియేట్ ఎంఈసీ గ్రూప్‌లో ఖాళీగా సీట్లకు ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాజారెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఈసీ గ్రూపులో 22 సీట్లు అందుబాటులో ఉన్నాయని, వాటికి ఈ నెల 30న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఉదయం ఆదర్శ పాఠశాలకు రావాలన్నారు.

దళిత బిడ్డకు న్యాయం జరిగే వరకు పోరాటం

● జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్

బీర్కూర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): దళిత బిడ్డకు న్యాయం జరిగేంత వరకూ పోరాటం చేస్తామని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్‌రాథోడ్ బాధిత కుటుంబసభ్యులతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీర్కూర్‌కు చెందిన జ్యోతి అనే దళిత మహిళను, ఇదే గ్రామానికి చెందిన నర్రా సాయిలు అనే వ్యక్తి మాయమాటలు చెప్పి రెండో వివాహం చేసుకున్నాడని, కుమారుడిని కన్నాడని తెలిపారు. అనంతరం ఆమెతో తరుచూ గొడవలు పాడుతూ, కొడుతూ, వేధిస్తూ ఎలాగైనా వదిలేయాలని ప్లాన్ చేసుకుని వదిలేశాడని విమర్శించారు. జ్యోతి ఆమె కుమారుడు వీధిపాలయ్యారని వారిని ఎవరు పోషిస్తారని ప్రశ్నించారు. ఉండడానికి ఇల్లు లేదు. వ్యవసాయం చేసుకోవడానికి గుంట భూమి ఇవ్వలేదన్నారు. ఆమెకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మన్ దృష్టికి, అలాగే జిల్లా కలెక్టర్ దృష్టికి బాన్సువాడ డీఎస్పీ దృష్టికి తీసుకువెళ్లి జ్యోతికి తగిన న్యాయం జరిగేలా చూస్తామన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్

ఆలయాల్లో భక్తుల పూజలు

బీర్కూర్/సదాశివనగర్/ఎల్లారెడ్డి రూరల్/రామారెడ్డి/ఎల్లారెడ్డి జూలై 28 (ఆంధ్రజ్యోతి): శ్రావణ సోమవారం సందర్భంగా శివాలయాలు భక్తుల తాకిడితో కిటకిటలాడాయి. బీర్కూర్ మండల కేంద్రంలోని జోడు లింగేశ్వర ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయాల వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సదాశివనగర్ : మండలకేంద్రంలో నాగులమ్మ తల్లి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. దశాబ్ద కాలంగా ప్రభుత్వ పాఠశాల సమీపంలో రోడ్డు మధ్యలో పట్ట ఏర్పడటం జరిగిందని, అప్పటినుంచి ప్రతి నాగుల పంచమి రోజు మహిళలు పెద్దఎత్తున నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించడం అనవాయితీగా వస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి రూరల్ :మండల పరిధిలోని వెల్లుట్ల గ్రామశివారులో గల శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాస సోమవారం సందర్భంగా గ్రామానికి చెందిన శివకుమార్ సేట్ స్థానిక భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు మంత్రి పదవి రావాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ గోపికృష్ణ, వైస్ చైర్మన్ ఎల్లప్ప, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు.

రామారెడ్డి : శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి, రామారెడ్డి శివాలయం, మద్దికుంట రాజేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం మొదటి సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సింధూర పూజలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయాల కమిటీల చైర్మెన్లు, ధర్మకర్తలు, పురోహితులు, రాజకీయ నాయకులు, మహిళలు, యువతీ, యువకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి పట్టణంలోని స్థానిక నీలకంఠేశ్వర ఆలయంలో శ్రావణమాసంలో సందర్భంగా తొలి సోమవారాన్ని పురస్కరించుకుని భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశార ఆలయ పూజారి కొండంబోట్ల రాజేశ్వర్ శర్మ పంతులు తెలిపారు. అలాగే వెల్లుట్ల పేట్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో గల శనంగిపల్లి రాజరాజేశ్వ రాలయంలో సైతం భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు చేసినట్లు ఆలయ పూజారి శ్రీను పంతులు తెలిపారు

గోవులను తరలిస్తున్న వ్యాన్ పట్టివేత

నాగిరెడ్డిపేట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మెదక్ నుంచి ఎల్లారెడ్డి వైపు సోమవారం ఉదయం అక్రమంగా గోవులను తరలిస్తున్న వ్యాన్‌ను పట్టుకొన్నట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. గోవులను అక్రమంగా తరలిస్తున్న వ్యాన్‌ను నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో పోలీసులు వాహనాల తనిఖీలో భాగంగా ఆపే ప్రయత్నం చేయగా, వ్యాన్ డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా వెళ్లడంతో, వాహనాన్ని వెంబడించి మండలంలోని రాఘవపల్లి గేటు వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. వాహనంలో ఆరు గోవులను తరలిస్తుండగా వాటిని పట్టుకొని మెదక్ జిల్లా కేంద్రానికి సమీపంలోని ముంబాజిపల్లి గోశాలకు తరలించినట్లు తెలిపారు, గోవులను తరలిస్తున్న పెద్ద ఆత్మకూర్ గ్రామానికి చెందిన ఫెరోజ్, షేక్ అలీముద్దీన్‌ల పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

హత్యాయత్నం ఘటనలో నలుగురిపై కేసు

నాగిరెడ్డిపేట, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్న ఆత్మకూర్ గ్రామానికి చెందిన పల్లె రవి అనే వ్యక్తి పైన హత్యాయత్నానికి పాల్పడిన నలుగురు వ్యక్తులపైన హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు సోమవారం ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్న ఆత్మకూర్ గ్రామానికి చెందిన పల్లె రవికి డబ్బులు అవసరం ఉండగా చిన్న ఆత్మకూర్ గ్రామానికి చెందిన జాన్సన్, నవీన్, తాండూర్ గ్రామానికి చెందిన చాకలి రాజు, నరహరిలు కలిసి ఈనెల 23న రాత్రి మండలంలోని ఆత్మకూరు గేటు వద్దకు పల్లె రవిని తీసుకువెళ్లారు. అక్కడ మద్యం తాగి పల్లె రవి పైన సుత్తితో తల పై దాడి జరిపి తీవ్రంగా గాయపరిచారు. ఈ విషయమై బాధితుడి భార్య సంపూర్ణ ఫిర్యాదు మేరకు 24న దాడి కేసు నమోదు చేసి విచారణ జరిపారు. కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఐకేపీ డీపీఎం రాజయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఐకేపీ డీపీఎం రాజయ్య

రామారెడ్డి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కామారెడ్డి ఐకేపీ డీపీఎం రాజయ్య పేర్కొన్నారు. రామారెడ్డి మండల సమాఖ్య సమావేశాన్ని సోమవారం రైతు వేదిక కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం పెద్దపీట వేస్తున్నారని గ్రామ సంఘాలను ఏర్పాటు చేసుకొని పొదుపు నివారణ చర్యలు పొంది లబ్ధి పొందాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను బ్యాంకుల ద్వారా తీసుకున్న డబ్బులతో నిర్మించుకోవాలన్నారు. ఫైనాన్స్ పద్ధతులను నివారణ చర్యలను తీసుకొని ముందుకు సాగితే ఎంతో లాభం పొందుతారని పలు సలహాలు సూచనలు పద్ధతులను వివరించారు. శ్రీనిధి ఫార్మునాన్ ఫార్మా ఎస్ఎస్‌జి లను ఐకేపీ డీపీఎం రాజయ్య వివరించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం ప్రసన్నకుమార్, మండల సమైక్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ, ఐకేపీ సీసీలు దుర్గాదాస్, ప్రతాప్, శ్రీనివాస్, భూమాగౌడ్, అసిస్టెంట్ మేనేజర్, మహిళా సంఘాల నేతలు, మహిళలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు



మొక్కలను నాటుతున్న ఉపాధ్యాయులు

రామారెడ్డి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా సోమవారం మొక్కలను నాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటుతున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్, ఉపాధ్యాయులు ఎల్లయ్య, ఇక్బ మహమూద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రాజయ్య, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు శశి, శ్రీనివాస్, విద్యార్థిని , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

కామారెడ్డి రూరల్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఆర్మీ, అగ్నివీర్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన యువకులకు ఉచిత ఫిజికల్ ట్రైనింగ్ ఇస్తామని ఉదయ్ డిఫెన్స్ అకాడమి అధ్యక్షుడు పి.రాజేశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 1 తేదీన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో మెడికల్, 1600 రన్నింగ్ టెస్టు నిర్వహించి అందులో ఉత్తీర్ణులైన వారికి శిక్షణ ఇస్తామన్నారు.

యూరియా నిల్వలను పరిశీలించిన అధికారి

లింగంపేట, జులై 28 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలంలోని సొసైటీ గోదాంలలో యూరియా నిల్వలను సోమవారం మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్ పరిశీలించారు. లింగంపేటలో 680బస్తాలు, మోతెలో 735బస్తాలు, భవానిపేటలో 540బస్తాలు, కోర్పోల్‌లో 375బస్తాలు, నల్లమడుగులో 45బస్తాలు యూరియా నిల్వలు ఉన్నాయని ఎరువుల కోసం రైతులు ఇబ్బంది పడల్సిన పని లేదని ఆయన రైతులకు సూచించారు. రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలియజేశారు. రైతులు యూరియాను అధికంగా వాడకుండా సరపడ మోతాదులో ఉపయోగించాలని ఆయన రైతులకు సూచించారు. ఆయన వెంట లింగంపేట చైర్మన్ దేవెందర్‌రెడ్డి, సీఈవో పెంటయ్యలు ఉన్నారు.



యూరియా నిల్వలను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి

దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

● ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు భూమయ్య

కామారెడ్డి రూరల్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): దళితులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రూసేగం భూమయ్య తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అభయహస్తం, అసైన్ భూములకు హక్కులు కలిపించి పట్టాలు ఇవ్వాలని అన్నారు. అలాగే ఎస్సీ కార్పోరేషన్ ఇండస్ట్రియల్ లోన్స్ తీసుకున్న దళితులకు సబ్సిడి వెంటనే విడుదల చేసి ఎస్సీ సబ్ ప్లానుకు నిధులను కేటాయించాలన్నారు. కార్పోరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలలో చదివే ఎస్సీ, ఎస్టీలకు 25 శాతం రిజర్వేషన్లు విద్యా హక్కు చట్టం ద్వారా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మారుతి, యాదవరావు, రవీందర్, శంకర్, షైపాల్, బాలాజీ, సురేష్, హన్మాండ్లు, అంబయ్య, వీరేషం తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

1 నుంచి మధ్యాహ్నభోజన కార్మికుల నిరాహార దీక్ష

లింగంపేట, జులై 28 (ఆంధ్రజ్యోతి) : మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించల్సిన బకాయిలు చెల్లిస్తూ, స్లాబురేటు రూ.25చెల్లించాలని డిమాండ్ చేస్తూ అగస్ట్ 1 నుంచి 4 వరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరాహార దీక్షలు చేస్తున్నట్లు మధ్యాహ్న భోజన కార్మికులు ఎంఈవో శౌకత్ అలీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇప్పటికే రూ.2వేల చొప్పున వేతనం, జులై వరకు బిల్లు మొత్తం రూ.6కోట్లు బకాయిలు ఉన్నాయని బకాలు మొత్తం చెల్లించాలని వారు కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు రాజు, లక్ష్మి, భూమయ్య, సంద బాలయ్య, గంగారాం, మగ్గీలతో పాటు కార్మికులు ఉన్నారు.

కుంటలో పడి ఇద్దరి మృతి

దోమకొండ, జూలై 28(ఆంధ్రజ్యోతి):దోమకొండ గ్రామ శివారులోని నరసింగ రాయకుంటలో ప్రమాదవశాత్తు ఇద్దరు పడి మృతి చెందినట్లు దోమకొండ ఎస్సై స్రవంతి సోమవారం తెలిపారు.ఆమె తెలిపిన వివరాల ప్రకారం పెద్దరాగుల శివాని(23),చిన్నరాగుల మల్లవ్వ(19) బట్టలు ఉతకడానికి ఆదివారం సాయంత్రం వెళ్లి బట్టలు ఉతుకుతుండగా కాలుజారి శివాని నీటిలో పడటంతో వెంటనే ఆమెను పట్టుకుందామని ప్రయత్నం చేస్తుండగా మల్లవ్వ కూడా నీటిలో మునిగి ఇద్దరు మృతిచెందడం జరిగిందని తెలిపారు. వారి తండ్రి గంగారపు మల్లేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

ఎన్‌డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ బదిలీ

లింగంపేట, జులై 28 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఎన్‌డీసీసీబ్యాంక్ మేనేజర్ కుమారస్వామి తాడ్వాయికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తాడ్వాయి బ్యాంక్ మేనేజర్ రంజిత్‌గౌడ్ లింగంపేట బదిలీపై వస్తున్నట్లు లింగంపేట సొసైటీ చైర్మన్ దేవెందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్‌లు దేవెందర్‌రెడ్డి, సుకన్యఅశోక్ రెడ్డి,ఈ రమేష్‌లతో పాటు సీఈవోలు పెంటయ్య, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల వితరణ

లింగంపేట, జులై 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని లింగంపల్లి, నాగిరెడ్డిపేట మండలం ఆత్మకూర్, పోచారం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సోమవారం 1980-82బ్యాచ్‌కు చెందిన ఉపాధ్యాయులు టై బెల్టులను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు తమ వంతు సహాయంగా విద్యార్థులకు టై బెల్టులను అందించామని ప్రభుత్వ ఉపాధ్యాయులు రాజశేఖర చౌదరి, మోహన్‌రెడ్డి, రహిమాన్, సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్, రాజాక్, పర్వీణ్‌సుల్తాన, ఉషారాణిలు తెలిపారు.

డబుల్ ఇళ్లలో అనర్హులను తొలగించాలి



కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసిన దృశ్యం

భిక్కనూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని డబుల్‌బెడ్ రూం ఇళ్లలో ఇండ్లు ఉన్నవారికి మంజూరు చేశారని ఆరోపిస్తూ రీ సర్వే చేసి ఇళ్లులేని నిరుపేదలకు ఇవ్వాలని సోమవారం ప్రజావాణిలో గ్రామానికి చెందిన పలువురు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్లు లేని నిరుపేదలకు కాకుండా ఇండ్లు ఉన్న వారికి డబుల్‌బెడ్ రూమ్‌లను కేటాయించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారులు వెంటనే రీ సర్వే చేసి అర్హులను గుర్తించి అనర్హులను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

గంగమ్మ వాగుబ్రిడ్జిపై రాకపోకలు

రామారెడ్డి, జూలై 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గంగమ్మ వాగు నిర్మాణం పనులు పూర్తికావడంతో సోమవారం బస్సులు లారీలు వాహనాలు నడుపుతున్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హయాంలో నిర్మాణపనులు చేపట్టగా కాంట్రాక్టర్ పనిచేసిన వాటికి బిల్లులు సక్రమంగా రాకపోవడంతో చేతులు ఎత్తేసి వెళ్లిపోయారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాల మేరకు పనులు త్వరగా చేయించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నేతృత్వంలో పనులను ప్రారంభించారు. ప్రజలు, యువకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్‌కు పరామర్శ



ఫుడ్‌కమిషన్ మాజీ చైర్మన్‌ను పరామర్శిస్తున్న దృశ్యం

భిక్కనూరు, జూలై 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీదేవునిపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ కొమ్ముల తిర్మల్‌రెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం తిర్మల్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, భూంరెడ్డి, వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సాయిరెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, రాంచంద్రం, కెంపుల రమేష్, రవీందర్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, సాయాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో ఫిజియోథెరపీ



విద్యార్థులకు ఫిజియోథెరపి చేస్తున్న వైద్యులు

రాజంపేట, జూలై 28(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో సోమవారం ఫిజియోథెరపి శిబిరం నిర్వహించినట్లు ఎంఈవో పూర్ణచందర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతిసోమవారం, శుక్రవారం ఫిజియోథెరపి నిర్వహిస్తుందని విద్యార్థులను క్రమం తప్పకుండా శిబిరానికి తీసుకువస్తే శారీరక వైకల్యాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి,స్పెషల్ ఎడ్యుకేటర్ అమీర్, ఫిజియోథెరిఫిస్ట్ నవీన్‌సాయి, ఐఈఆర్‌పీ మహేశ్వరి, ఎమ్మార్వో, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్	మై బేబీ
ప్రియా 70	జూనియర్
ప్రియా 35	కొత్తపల్లిలో ఒక్కప్పుడు

బాన్సువాడ

మహేశ్వరి	హరిహర వీర మల్లు
వెంకటేశ్వర	కొత్తపల్లిలో ఒకప్పుడు

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	180	220	240
వెన్‌కాబ్(కిలో)	130	160	190

